క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన



కూలీలతో మాట్లాడుతున్న జయదేవ్ ఆర్య

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని ముత్తన్నపేటలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను డీఆర్‌డీఓ జయదేవ్‌ఆర్య బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూలీలకు కనీసం రూ.3 వందలు కూలీ కల్పించాలన్నారు. ఎండలు ఎక్కువవుతుండటంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలీలతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్, ఏపీఓ, ఏపీఎం నర్సయ్య, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

సునీత విలియమ్సే ఆదర్శం



మాట్లాడుతున్న ఎస్‌ఐ రాజు

కొముురవెల్లి(సిద్దిపేట): విద్యార్థులు సునీత విలియమ్స్‌ను ఆదర్శంగా తీసుకుని చదువుకోవాలని ఎస్‌ఐ రాజు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులకు సైబర్ జాగర్త దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల మార్కులు తక్కువగా వచ్చినా.. ఫెయిలైనా ధైర్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భద్రాద్రికి గోటి తలంబ్రాలు



తలంబ్రాలను తీసుకెళ్తున్న పవన్‌కుమార్ శర్మ

కొండపాక(గజ్వేల్): మండలంలోని మంగోల్ గ్రామంలో సిద్ధం చేసిన గోటి తలంబ్రాలను రామకోటి రామరాజుకు అందజేసేందుకు ఆంజనేయ స్వామి ఆలయ అర్చకుడు పవన్ కుమార్ శర్మ బుధవారం బయలుదేరారు. సీతారాముల కల్యాణానికి తమ గ్రామం నుంచి తలంబ్రాలు వెళ్లడం ఎన్నో జన్మల పుణ్య ఫలంగా భావిస్తున్నామంటూ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి, నాయకులు బాపురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, వీరేశం, రవి, నర్సింహులు, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని విడదీయొద్దు



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

చిన్నకోడూరు(సిద్దిపేట): కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉంటున్న తమ గ్రామాన్ని విడదీసి రెండు పంచాయతీలుగా మారుస్తామన్న ఆలోచనలు విరమించుకోవాలని అనంతసాగర్ గ్రామస్తులు హెచ్చరించారు. బుధవారం చిన్నకోడూరు ఎంపీడీఓ జనార్దన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అభివృద్ధిలో తమ గ్రామం జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అలాంటి గ్రామాన్ని విడదీసి రెండు పంచాయతీలుగా మార్చి రాజకీయ లబ్ధి పొందాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అలాచేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రాణదాతలుకండి: ఎస్‌ఐ



శిబిరంలో ఎస్‌ఐ పరశురామ్

మిరుదొడ్డి(దుబ్బాక): అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్‌ఐ బోయిని పరశురామ్ పిలుపునిచ్చారు. నైపుణ్య యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జననీ వాలంటరీ బ్లడ్ సెంటర్ పేట్ బషీరాబాద్ కొంపెల్లి నేతృత్వంలో రామాలయం కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరు మరింత చురుకుగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో రామాలయం కమిటీ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, నైపుణ్య యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రమేశ్, చైర్మన్ ఐలయ్య, కుమార్, సాయి, రాజు, కనకరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవ లక్ష్యం 1.20 లక్షలు

రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వనమహోత్సవానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతీ పంచాయతీకి ఒక్కో నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారు. ఉమ్మడి దుబ్బాక మండలంలోని 30 గ్రామ పంచాయతీలలోని నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని విరివిగా చేపడుతున్నారు. గ్రామ పంచాయతీల్లో నర్సరీ నిర్వహణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మండల వ్యాప్తంగా 1.20 లక్షలు మొక్కలు నాటేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు.

- గ్రామాల్లో ఉపాధి పొందుతున్న కూలీలు
- నిర్వహణ పనుల పర్యవేక్షణలో అధికారులు



హబ్సీపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ భాస్కర శర్మ

దుబ్బాకటౌన్: మండలంలోని వివిధ ఆలయ ప్రాంగణాలు, పాఠశాలల్లో, రోడ్లకు రెండు వైపులా వివిధ రకాల మొక్కలు నాటించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పండ్ల మొక్కలైన నిమ్మ, సీతాఫలం, పూల మొక్కలైన గులాబీ, మందార, గన్నేరు, కరివేపాకు, అడవి తంగేడు రోడ్డుకు రెండు వైపులా నాటేందుకు మొక్కలను సిద్ధం చేసుకొంటున్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీ పనులను ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు పరిశీలిస్తున్నారు.

కూలీలకు ఉపాధి

మండలంలోని అన్ని పంచాయతీల్లో నర్సరీల్లో మొక్కల పెంపకం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మొక్కల పెంపకం పనుల్లో ఒక్కో గ్రామంలో కూలీలకు ఉపాధి దొరుకుతోంది.

నిరంతరం పర్యవేక్షణ

గ్రామాల్లో పంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీ పనులు సాగుతున్నాయి. మండలంలో వనమహోత్సవం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పనులను నిత్యం పర్యవేక్షిస్తూ నిర్వాహకులకు పలు సూచనలు అందిస్తున్నాం.

– భాస్కరశర్మ ఎంపీడీఓ, దుబ్బాక



కొముురవెల్లిలో ధర్నా చేస్తున్న సీపీఎం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

హెచ్‌సీయూ భూముల వేలం ఆపండి

- అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలి
- సీపీఎం, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసనలు, సీఎం దిష్టిబొమ్మ దహనం

కొముురవెల్లి(సిద్దిపేట): హైదరబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలం ఆపాలని, అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ మండల కేంద్రంలో సీపీఎం, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా, రస్తారోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి సంబంధించిన 400 ఎకరాల భూమికి వేలం నిలిపివేయాలని, యూనివర్సిటీకి తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, మల్లేశం, సాయిలు, నరేశ్, కృపాకర్, భరత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కొండపాక(గజ్వేల్): మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బాల్‌నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం హెచ్‌సీయూ భూములను అమ్ముకోవాలని చూడటం దారుణమన్నారు. ఆ భూముల విషయంలో ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు కనకచారి, కనకయ్య, మల్లేశం, ఎల్లయ్య, కొముురయ్య, శ్రీనివాస్, రాజు, వెంకటయ్య, పరశురాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాకటౌన్: హెచ్‌సీయూ భూముల వేలం ఆపకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన అన్నారు. విశ్వ విద్యాలయ భూముల వేలంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం దుబ్బాకలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వమే విద్యాలయ భూములను వేలం వేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో సాధిక్, ప్రశాంత్, శ్రీనివాస్ గౌడ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

లాఠీచార్జి అమానుషం

హుస్నాబాద్: శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం అమానుషమని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పి భూములను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

చేర్యాల(సిద్దిపేట)/గజ్వేల్‌రూరల్: కార్పొరేట్‌ల మాయలో పడి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్ మావో డిమాండ్ చేశారు. బుధవారం చేర్యాల పాత బస్టాండ్ వద్ద ఇతర నాయకులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. అరుణ్, నాగరాజు, శ్రీహరి, ప్రభాకర్, మల్లేశం, ఆంజనేయులు, శ్రీధర్, సిద్దులు, కిష్టయ్య, బ్రహ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గజ్వేల్‌లో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య వేర్వేరుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

చెత్తాచెదారం తొలగింపు



చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

సాక్షి ఎఫెక్ట్

దౌల్తాబాద్(దుబ్బాక): దొమ్మాట గ్రామంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద పేరుకు పోయిన పిచ్చి మొక్కలు, పొదలతోపాటు మోరీలను పంచాయతీ కార్యదర్శి పి.భిక్షపతి సంబంధిత సిబ్బందితో బుధవారం శుభ్రం చేయించారు. 'మురుగు నీటికి దారేది?' అనే శీర్షికతో సాక్షిలో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. దీంతో డబుల్ బెడ్రూం పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు సేవ చేయడానికే తాము న్నామని చెప్పారు.

మందుబాబులకు జరిమాన

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం పట్టణంలోని పలు ప్రాంతాలలో తమ సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో తొమ్మిది మంది పట్టుబడ్డారు. వారిని కోర్టులో హాజరుపర్చగా బుధవారం న్యాయమూర్తి రూ.14వేలు జరిమానా విధించినట్లు తెలిపారు.

ఇసుక డంపు స్వాధీనం

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని ఆరేపల్లి శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపును స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్‌ఐ అభిలాష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులో ఎనిమిది టన్నుల ఇసుకనుడంపు చేసినట్లు వచ్చిన సమాచరం మేరకు దాడి చేశామన్నారు.

విద్యార్థికి అభినందనలు

హుస్నాబాద్: హుస్నాబాద్ కేరళ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి గోరంటాల హర్షవర్ధన్ చొప్పదండి నవోదయ పాఠశాలలో సీటు సాధించాడు. దీంతో ఆ విద్యార్థిని ప్రిన్సిపాల్ రాజేందర్, కరస్పాండెంట్ శైలేందర్, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

సన్నబియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

సిద్దిపేటరూరల్/వర్గల్(గజ్వేల్)/గజ్వేల్‌రూరల్/చిన్నకోడూరు(సిద్దిపేట)/దౌల్తాబాద్(దుబ్బాక)/మద్దూరు(హుస్నాబాద్)/బెజ్జంకి(సిద్దిపేట)/ములుగు(గజ్వేల్)/తొగుట(దుబ్బాక)/దుబ్బాక రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేటరూరల్ మండలంలోని నారాయణరావుపేటతో పాటు బుస్సాపూర్‌లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, అంజిరెడ్డి, బాబేశ్ తదితరులు పాల్గొన్నారు. వర్గల్‌లో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి తహసీల్దార్ బాల్‌రాజుతో కలిసి సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. మోహన్, రంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, నర్సారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ, జాలిగామలో పీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్‌రావు, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి సన్నబియ్యం పంపిణీ చేశారు. చిన్నకోడూరులో తహసీల్దార్ హరికిరణ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు చిరంజీవి రేషన్‌కార్డుదారులకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేశారు. దౌల్తాబాద్ మండలంలోని తిర్మలాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు స్వామి, లాలు, గణేశ్, భూపాల్ రెడ్డి, మల్లేశం, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు. మద్దూరు, దూళ్మిట్ట మండల కేంద్రాలల్లో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డితో కలిసి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. కమాలకర్ యాదవ్, తహసీల్దార్ మధుసూదన్, మల్లేశం, శ్రీధర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బెజ్జంకి మండలంలోని దాచారం, లక్ష్మీపూర్, చిలాపూర్, గూడెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో దామోదర్, రత్నాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్, జ్యోతి, సంతోష్, రాములు తదితరులు పాల్గొన్నారు. ములుగు మండలంలోని బహిలంపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో నాయకులు, గ్రామస్తులతో కలసి తహసీల్దార్ ఆరీఫా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. శ్రీనివాస్, ప్రభాకర్‌గుప్తా, అయిలయ్య యాదవ్, కర్ణాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. తొగుట మండలంలోని చందాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కిష్టయ్య, కొండల్‌రెడ్డి, సత్తయ్య, రాజు, రామచంద్రం, యాదయ్య, శ్రీకాంత్, స్వామి పాల్గొన్నారు. అదేవిధంగా దుబ్బాకరూరల్ మండంలంలోని తాళ్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు బాలమల్లు, బాబు, బాలాగౌడ్, దుబ్బగౌడ్, నర్సింహులు, దుర్గయ్య, రాజయ్య, ధనమ్మ, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటరూరల్: సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

చేసిన సేవలే సంతోషాన్నిస్తాయి

- సిద్దిపేట ఏసీపీ మధు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు చేసిన సేవలే జీవితాంతం సంతోషాన్నిస్తాయని ఏసీపీ మధు అన్నారు. రవాణాశాఖ జిల్లా అధికారిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కొండల్‌రావుకు రవాణాశాఖ అధికారులు, సిబ్బంది బుధవారం జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రవాణాశాఖలో కొండల్‌రావు తన విధి నిర్వహణలో శాఖాపరంగా ప్రజలకు గొప్ప సేవలు అందించారని కొనియాడారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా ఉంటూ అందరి మన్నలను పొందారని చెప్పారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారన్నారు. వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అధికారులు, సిబ్బంది కొండల్‌రావు కుటుంబ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో టూటౌన్ సీఐ ఉపేందర్, రవాణాశాఖ సభ్యులు సూర్యవర్మ, రవాణాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం

మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల

సిద్దిపేటజోన్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనగించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల పిలుపునిచ్చారు. 315వ వర్ధంతి సందర్భంగా బుధవారం పాపన్న చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాపన్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాపన్న గౌడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాల్‌కిషన్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్స్, కౌన్సిలర్లు వినోద్, సాయి, సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్, పట్టణ గీత కార్మిక సంఘం అధ్యక్షుడు లాల్, డైరెక్టర్లు సత్యం, శ్రీనివాస్, సునీల్, నాయకులు గుండు శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హరికృష్ణ పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వహిద్‌ఖాన్, ఎల్లం, బుచ్చిరెడ్డి, మహేందర్, వహాబ్, గయాజ్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

హుస్నాబాద్: బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యంపై దండయాత్ర చేసి 30కి పైగా సంస్థానాలను ఒక్కటి చేసి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన మొదటి బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. కార్యక్రమంలో సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యుడు తిరుమల, నాయకులు సతీశ్, శంకర్‌బాబు, చందు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కల్లు గీత సంఘం ఆధ్వర్యంలో..

స్థాని క ఎల్లమ్మ దేవాలయం వద్ద కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి నిర్వహించారు. రవీందర్ గౌడ్, పూదరి రవీందర్ గౌడ్, శ్రీనివాస్, చంద్రమౌళి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గొప్ప యోధుడు

కొండపాక(గజ్వేల్): మొఘల్ సామ్రాజ్యం దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఓబీసీ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి అన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కుమారస్వామి ఆధ్వర్యంలో కుకునూరుపల్లిలో పాపన్నగౌడ్ వర్ధంతి నిర్వహించారు. కృష్ణ, స్వామి, రాజు, స్వామి, కిశోర్, కనకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొముురవెల్లిలో..

కొముురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రంలో సర్వాయి పాపన్న వర్ధంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి రాజుగౌడ్ మాట్లాడుతూ రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల అధిపత్యాన్ని ఎదురించిన వీరుడని అన్నారు. యాదగిరి గౌడ్, విష్ణుమూర్తి, నర్సింహులు, స్వామి, కరుణాకర్ పాల్గొన్నారు.



సిద్దిపేటజోన్: పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మంజుల

స్ఫూర్తిదాయకం

కోహెడరూరల్(హుస్నాబాద్): బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అధించిన సర్వాయి పాపన్న గౌడ్ సేవలు స్ఫూర్తిదాయకమని గౌడ్ సంఘం నాయకులన్నారు. మండలంలోని బస్వాపూర్‌లో గౌడ్ సంఘం నాయకులు పాపన్న వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

పొట్లపల్లిలో..

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పొట్లపల్లిలో బీసీ సంఘం నాయకుడు మార్క అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న వర్ధంతి నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు చంద్రయ్య, ఎల్లయ్య, తిరుపతి, మల్లయ్య పాల్గొన్నారు.


దళారులకు అమ్మి మోసపోవద్దు

మార్కెట్ చైర్‌పర్సన్ శ్వేత

చేర్యాల(సిద్దిపేట)/కొముురవెల్లి(సిద్దిపేట): రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని మార్కెట్ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత సూచించారు. చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణాగౌడ్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఏపీఎం ప్రకాశం పాల్గొన్నారు. అలాగే కొముురవెల్లి మండలంలోని గౌరయపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కృష్ణారెడ్డి, మల్లన్న ఆలయ ధర్మకర్త అంజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేష్మ, శ్రీనివాస్, వెంకట నర్సింహారెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

అక్కన్నపేట(హుస్నాబాద్)/హుస్నాబాద్/కోహెడరూరల్(హుస్నాబాద్)/మద్దూరు(హుస్నాబాద్): ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య కోరారు. అక్కన్నపేట మండలంలోని జనగామ, అంతక్కపేట, గొల్లకుంట, కేశనాయక్‌తండా, రామవరం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జయరాం, తస్లీమా సుల్తానా, శ్రీనివాస్‌గౌడ్, మోహన్, సబియా, శ్రీలత, రాధ, ఎల్లయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హుస్నాబాద్‌లో ఆయన హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, శివయ్య పాల్గొన్నారు.



చేర్యాల(సిద్దిపేట): ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్వేత, కృష్ణాగౌడ్ తదితరులు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సురేఖ అన్నారు. కోహెడరూరల్ మండలం కూరెళ్లలో ఏపీఎం తిరుపతిగౌడ్‌తో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏఈఓ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత అన్నారు. మద్దూరు మండల కేంద్రంతో పాటు నర్సాయపల్లిలో కొనుగోలు కేంద్రాలను ఆమె వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. మల్లేశం, శ్రీధర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మకు బోనాలు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గాగిళ్లాపూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి తరలి వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. భక్తులు, కుల సంఘం నాయకులు, సభ్యులు అమ్మవారిని దర్శించుకొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లయ్య, భూమయ్య, సంతోష్, రాములు పాల్గొన్నారు.



బోనాలతో తరలివస్తున్న మహిళలు